# పల్లెల పరిశుభ్రత అందరి బాధ్యత

● డీపీఓ సురేశ్‌కుమార్

నూతనకల్, మే 18 : పల్లెలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని డీపీఓ సురేశ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రపహాడ్ గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. వానలు పడుతున్న నేపథ్యంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడూ శుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. చెత్తను రోడ్డుపై వేయకుండా చూసుకోవాలన్నారు. నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సునిత ఉన్నారు.



ఎర్రపహాడ్ గ్రామంలో పారిశుధ్య చర్యలను పరిశీలిస్తున్న డీపీఓ సురేశ్‌కుమార్

## మట్టపల్లిలో నృసింహుడి తిరుకల్యాణ మహోత్సవానికి శ్రీకారం

మఠంపల్లి, మే 18 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా తొళకం (ఆరంభం) పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, కుమ్మరికుంట్ల బదరీనారాయణచార్యులు, ఆంజనేయచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, అనంతాచార్యులు, కుమ్మరికుంట్ల నర్సింహాచార్యులు పాల్గొన్నారు.



తొళకం పూజ చేస్తున్న అర్చకులు

## రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

● దివ్యాంగుల సేవా సమితి నాయకుడు జోసఫ్

మఠంపల్లి, మే 18 : పట్టభద్రులందరూ బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన ఖమ్మం-నల్లగొండ-వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించుకోవాలని దివ్యాంగుల సేవా సమితి నాయకుడు వేముల జోసఫ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, స్నేహశీలి, సేవా తత్పరత కలిగిన వ్యక్తి రాకేశ్ రెడ్డి అన్నారు.

కార్యక్రమంలో సేవా సమితి నాయకులు ప్రభుదాస్, వీరారెడ్డి, సక్రునాయక్, ఆదాం షఫీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దివ్యాంగుల సేవా సమితి సభ్యులు

## సామరస్యంతో సమస్యలు పరిష్కారం

● వేము లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ఎస్‌ఐ రవీందర్‌నాయక్ కౌన్సిలింగ్

నేరేడుచర్ల, మే 18 : సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. కుటుంబ కలహాలతో మండలంలోని కందులవారిగూడెం గ్రామానికి చెందిన వేము లక్ష్మమ్మ అంత్యక్రియలను రెండ్రోజుల పాటు నిలిపివేయడం బాధాకరమన్న ఆయన లక్ష్మమ్మ పెద్ద కుమారుడు వేము సైదిరెడ్డి ఇంటిని శనివారం సందర్శించి మాట్లాడారు. సభ్య సమాజానికి ఇటువంటి చర్యలు మంచివి కావన్న ఆయన ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులందరూ కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇకనైనా మంచితనంగా కుటుంబ సభ్యులందరూ కలిసి మిగిలిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు.



సైదిరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

## ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

● తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్, మే 18 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లకు స్లిప్పులు వెంటనే పంపిణీ చేయాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మండలంలో 1,335 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

సమావేశంలో డీటీ శ్రీధర్, ఆర్‌ఐ ప్రసాద్ పాల్గొన్నారు.





**డాక్యుమెంట్స్ పోయినది**

కందికట్ల విజయశ్రీ W/o.మేకల సత్యనారాయణ, శివాజీనగర్, నల్లగొండ Town & Dist., నివాసి యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ (No.12190/2023) మరియు లింకు డాక్యుమెంట్ (No.188/2005) నల్లగొండ Townలో శివాజీనగర్ నుండి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి బైక్‌పైన ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్ర|| 9490193576.

**WANTED**

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

**WANTED**

నల్లగొండలోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు: 20 - 40 సం||రాలు, కనీస ఎత్తు 5.9, విద్యార్హత: SSC పాస్, జీతం: 12000/- ఇంటర్వ్యూ తేది:19.05.2024, 10.00 AM సంప్ర||సెల్:9652522023, 9885580339, ఫోన్: 08682-234423.
NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059


# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

● విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకుల పిలుపు

తిరుమలగిరి, మే 18 : తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, అలాగే మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవానాయక్, నాయకులు దూపటి రవీందర్, తెడ్డు భాస్కర్, సురేందర్, పాషా, నరేశ్, యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

నాగారం : తిరుమలగిరిలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. నాగారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న జరిగే నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి బ్యాలెట్ పేపర్‌లోని 3వ నంబర్‌లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, యారాల నర్సింహారెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, మంచినీళ్ల మహేందర్, అనంతుల సత్తయ్య, లాజర్. యాదగిరి, మురళి, పద్మయ్య, చిరంజీవి, శేఖర్, ప్రేమయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహించే ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి మండలంలోని పట్టాభద్రులు హాజరై విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, పట్టభద్రులను బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ కోరారు.

అర్వపల్లి : తిరుమలగిరిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. అర్వపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కొమ్మాల ఎంపీటీసీ బిక్కునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టెపాక సైదులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్, గోసుల విజయ్‌కుమార్, ఎల్లం రాజు, హరిప్రసాద్, వెంకన్న, మల్లేశ్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాల వారికి తగిన న్యాయం జరిగిందన్నారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రధాని సైదులు, ఉన్నారు.

**కోదాడ సమావేశాన్ని విజయవంతం చేయాలి**

మునగాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపును కోరుతూ ఆదివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ ముఖ్య కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు అజయ్ కుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



తిరుమలగిరి : తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి



నాగారం : నాగారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య



అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్

# భక్తిశ్రద్ధలతో వాసవీ మాత జయంతి

మఠంపల్లి, మే 18 : మండలంలోని మట్టపల్లిలో గల ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ మాత జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, సుప్రభాతంతో గోపూజ, విశేష పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం, లలిత సహస్రనామ పారాయణం, నిత్యార్చన, నీరాజన మంత్రపుష్పం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణతో అమ్మవారిని అలంకరించి, మంగళ హారతులిచ్చి తీర్థప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో సత్రం అధ్యక్షుడు మాశెట్టి బుజ్జి, ప్రధాన కార్యదర్శి గెల్లి విద్యాసాగర్, కార్యదర్శులు వంగవేటి వేణుగోపాల్‌రావు, విశ్వనాథం, వాసవీ మాత మహిళా కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సత్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతిని జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు అన్నవజ్జుల కృష్ణమూర్తి అమ్మవారికి 102 రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి ఆరాధనలు, ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శింగిరికొండ సురేందర్ పాల్గొన్నారు.

కోదాడ : కోదాడ పట్టణంలోని కోదండరామస్వామి ఆలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతిని నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్ర భారతమ్మ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : వాసవి మాత జయంతిని నేరేడుచర్ల పట్టణంలో వాసవీ. వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, వాసవి, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : నేరేడుచర్ల శివాలయంలో వాసవీ మాత జయంతి సందర్భంగా పూజలో పాల్గొన్న వాసవి, వనితా క్లబ్ సభ్యులు

## పని చేస్తూ ఉపాధి హామీ కూలీ మృతి

సూర్యాపేట రూరల్, మే 18 : ఉపాధి హామీ పనులు చేస్తున్న వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలి పని ప్రదేశంలోనే చనిపోయాడు. ఈ ఘటన మండల పరిధిలోని సఫావత్‌తండా ఆవాసం జేతునాయక్‌తండాలో శనివారం జరిగింది. జేతునాయక్‌తండాకు చెందిన రమావత్ సేవా నాయక్(60) తండాలోని చెరువులో చేపట్టిన మట్టి పూడికతీత పనులకు వెళ్లాడు. పని చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కూలీలు వెంటనే సేవానాయక్‌ను సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఈతకు వెళ్లిన బాలుడు గల్లంతు

తిరుమలగిరి, మే 18 : ఈతకు వెళ్లిన బాలుడు గల్లంతైన ఘటన తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం జరిగింది. తిరుమలగిరికి చెందిన వెంకన్న, మాధవి దంపతుల కుమారుడు మండల కేంద్రంలోని నల్లకుంట దారిలోని బావిలో ఈతకు వెళ్లి గల్లంతయ్యాడు. బాలుడు స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. అతడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## విద్యుదాఘాతంతో బర్రెలు మృతి

నూతనకల్, మే 18 : విద్యుదాఘాతంతో నాలుగు బర్రెలు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అల్లునూరు గ్రామంలో శనివారం జరిగింది. అల్లునూరు గ్రామానికి చెందిన దిండిగాల లింగరాజు తనకున్న బర్రెలను మేత కోసం తోలుకెళ్లాడు. శుక్రవారం వీచిన ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడడంతో అటుగా మేత కోసం వెళ్లిన నాలుగు బర్రెలకు తీగలకు తగడలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

## పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి

మోతె, మే 18 : పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి చెందాయి. ఈ ఘటన మండలంలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన సంకోజు సత్యనారాయణచారి తనకున్న ఐదు మేకలను మేపుతుండగా పిడుగుపడడంతో వాటిలో నాలుగు అక్కడికక్కడే మృతిచెందాయి. ఆ సమయంలో కాపరి మేకలకు కొద్దిగా దూరంగా ఉండడంతో ప్రాణాపాయం తప్పింది. మేకలే జీవనాధారంగా బతుకున్న బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు పలువురు కోరారు.

## కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

చింతలపాలెం, మే 18 : పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శనివారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో గల జువారి పరిశ్రమలో క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సమావేశం అధ్యక్షుడు శౌరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసిందన్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు చాలిచాలని జీతాలతో జీవితాలను వెల్లదీస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా పరిశ్రమ యాజమాన్యాలు విస్మరిస్తున్నాయన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్, జయరాజు, జోజప్ప, రవి, శీను, వెంకయ్య, నాగయ్య, సాంబ, నాగరాజు, వెంకయ్య పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీల్లో నాగలక్ష్మికి బంగారు పతకం

బొడ్రాయిబజార్, మే 18 : కర్ణాటక రాష్ట్రం మైసూర్‌లోని గణపతి సచ్చిదానందస్వామి దత్తపీఠం ఆశ్రమం వారు ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన భగవద్గీత పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన బోనగిరి నాగలక్ష్మి బంగారు పతకం సాధించింది. పోటీల్లో 800 మంది సాధకులు పాల్గొన్నారు. 25 నిమిషాల్లో భగవద్గీతలోని 18 అధ్యాయాలు దారాళంగా చెప్పడంతో నాగలక్ష్మిని బంగారు పతకం వరించింది. మైసూర్‌లో గణపతి సచ్చిదానంద స్వామిజీ చేతుల మీదుగా ఆమె బంగారు పతకం అందుకున్నది.

## ఎన్‌ఎస్పీ కాల్వ భూమి ఆక్రమణకు యత్నం

చిలుకూరు, మే 18 : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్‌ఎస్పీ కాల్వ భూమిని ఆక్రమించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. చిలుకూరు నుంచి రామాపురం వెళ్లే రోడ్డులో గ్రామ శివారులో రైస్ మిల్లుకు వెళ్లే దారిలో గల ఎన్‌ఎస్పీ భూమిని ఆక్రమిస్తున్నారు. రాత్రి రాత్రే మట్టి తోలి రాళ్లు పెట్టి గోడ నిర్మాణం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో ఈ విషయం గ్రామంలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. అదే భూమిలో కొంత భాగాన్ని ప్రభుత్వం క్రీడా ప్రాంగణానికి కేటాయించింది. ఎన్‌ఎస్పీ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారుల నుంచి భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



కాపరులకు సూచనలు చేస్తున్న జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సూర్యాపేట సహాయ సంచాలకుడు డాక్టర్ పి.పెంటయ్య

## వానకాలంలో జీవాలను సంరక్షించుకోవాలి

● జిల్లా పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ పెంటయ్య

చింతలపాలెం, మే 18 : వానకాలంలో కాపరులు జీవాలను సంరక్షించుకోవాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సూర్యాపేట సహాయ సంచాలకుడు డాక్టర్ పి.పెంటయ్య అన్నారు. శనివారం మండలంలోని యర్రకుంటాతండాకు చెందిన వాంకుడోతు బాలాజీ, బోడ్కా, యలమందకు చెందిన 200 గొర్రెలు, మేకలు మేతకు వెళ్లగా అక్కడ అస్వస్థతకు గురై ఐదు మేకలు చనిపోయాయి. దొండపాడు గ్రామానికి చెందిన పశు వైద్యుడు మధుని సంప్రదించగా వెంటనే స్పందించి గొర్రెలకు, మేకలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ నిల్వ ఉన్న వర్షపు నీటిని జీవాలకు తాపించవద్దని, బీడు భూముల్లో జొన్న జాతికి సంబంధించిన పిలకలు మేపవద్దని కాపరులకు సూచించారు. అలాగే నిల్వ ఉన్న వర్షపు నీటి నమూనాలను సేకరించి వీబీఆర్‌ఐ హైదరాబాద్‌కు పంపించినట్లు పేర్కొన్నారు.

## పోలీస్ అంటూ రూ.75 వేలకు టోకరా

నేరేడుచర్ల, మే 18 : హాలో నేను ఏఎస్‌ఐని మాట్లాడుతున్నా.. మా ఎస్‌ఐ గారి కూతురికి చాలా సీరియస్‌గా ఉంది. నేను రూ.75 వేలు నగదు పంపిస్తున్నా.. వెంటనే ఫోన్ ఫే ద్వారా ఆ మొత్తాన్ని తిరిగి పంపండంటూ ఓ సైబర్ నేరగాడు బంక్ యజమానికి ఫేక్ ఫోన్‌కాల్ చేసి టోకరా వేసిన ఘటన నేరేడుచర్లలో వెలుగు చూసింది. కేసు వివరాలు.. నేరేడుచర్ల పట్టణంలోని ఓ బంక్ యజమానికి ఈ నెల 17 రాత్రి సమయంలో ఓ ఫోన్ కాల్ వచ్చింది. తనను ఏఎస్‌ఐగా పేర్కొన్న ఓ వ్యక్తి తమ ఎస్‌ఐ కూతురికి సీరియస్‌గా ఉన్నట్లు తెలిపాడు. తన వద్ద ఉన్న రూ.75 వేల నగదును తమ మనిషి ద్వారా పంపుతున్నట్లు వెంటనే ఆ మొత్తాన్ని తన అకౌంట్‌లోకి ఫోన్ పే ద్వారా పంపమని చెప్పాడు. దాంతో బంక్ యజమాని తన వద్ద ఫోన్ పే లేదని చెప్పడంతో మీకు తెలిసిన వారుంటే వారి నుంచి పంపమని ఆదేశించాడు. బంక్ యజమాని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి నంబర్ ఇచ్చాడు. వెంటనే ఆగంతకుడు ఆ వ్యక్తి నంబర్‌కి ఫోన్ చేసి కొంచెం అర్జెంట్‌గా ఉంది వెంటనే ఫోన్ పే చేయాలని పట్టణానికి చెందిన మరో బంక్‌లో పనిచేసే సిబ్బంది నంబర్ ఇచ్చాడు. అతడి మాటలను నమ్మిన ఆ వ్యక్తి ఆయన వద్ద సరిపోను మొత్తం నగదు లేనప్పటికీ మరో వ్యక్తిని పిలిపించుకుని ఇరువురూ కలిసి రూ.75 వేలు ఫోన్ పే ద్వారా పంపించారు. తిరిగి ఆ సైబర్ నేరగాడు వెంటనే అమౌంట్ జమ అయిన పెట్రోల్ బంక్ సిబ్బందికి ఫోన్ చేసి నీను ఏఎస్‌ఐను మాట్లాడుతున్నా.. నీ ఖాతాకు రూ.75 వేలు ఫోన్ పే ద్వారా వచ్చాయని వాటిని తాను పంపిన క్యూఆర్ కోడ్‌కు పంపమని ఆదేశించాడు. వెంటనే అతడు ఆ నగదును పంపించాడు. ఫోన్ పే చేసిన ఇరువురూ ఎంత సమయం వేచి చూసినా ఏఎస్‌ఐ పంపిస్తానన్న డబ్బు రాకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. నెల క్రితం పట్టణానికి చెందిన మరో బంక్‌లో కూడా ఇదే విధంగా ఏఎస్‌ఐను మాట్లాడుతునని పేర్కొంటూ సైబర్ నేరగాళ్లు రూ.30 వేలకు టోకరా పెట్టారు. ఈ విషయమై ఎస్‌ఐ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తాము పోలీసులమని చెప్పి ఫోన్ చేసి ఓటీపీలు, ఏదైనా వివరాలు అడిగినా చెప్పకుండా గోప్యంగా ఉంచాలి. అనుమానం వస్తే పోలీసులను ఆశ్రయించాలని, సైబర్ నేరగాళ్లకు చిక్కితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం అన్నదానం

బొడ్రాయిబజార్, మే 18 : జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై చెప్పుల దుకాణం నిర్వహించే కుంటల రాజేంద్రప్రసాద్ ఇటీవల గుండె పోటుతో మృతిచెందాడు. తమతో కలిసి ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే స్నేహితుడు అకాల మరణం చెందడంతో అతడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులంతా కలిసి శనివారం జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్నేహితులు రాచకొండ దేవయ్య, నక్క శ్రీనివాస్, శ్రీనివాస్, పజ్జు, నాగయ్య, హనుమయ్య, సలీం, చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న స్నేహితులు


**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి బాణోతు బిచ్చాలి, భర్త: రాజా గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తుంగతుర్తి, రావులపల్లి X రోడ్డు తండ గ్రామపంచాయతీ బోర్డు పరిధిలోని ఇల్లు ఇ.నెం. 1-79 గల దాని విస్తీర్ణం: 381.00 చ.గ.లు సరియగు 318.56 చ.మీ.లు పై కప్పు ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణం: 288 మరియు ఏ.సి. షీట్స్ కట్టుబడి విస్తీర్ణం 288 చ.అ.లు గల ఇంటికి హద్దులు: ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: గుగులోతు చంద్రు ఇల్లు, తూర్పు: గుగులోతు లుంబా ఇల్లు, పడమర: గుగులోతు దేవా ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి గుగులోతు విమల, భర్త: రాజా గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తుంగతుర్తి, రావులపల్లి X రోడ్డు తండ గ్రామపంచాయతీ బోర్డు పరిధిలోని ఇల్లు ఇ.నెం. 1-76 గల దాని విస్తీర్ణం: 244 చ.గ.లు సరియగు 204.01 చ.మీ.లు పై కప్పు ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణం: 370 మరియు ఏ.సి. షీట్స్ కట్టుబడి విస్తీర్ణం 370 చ.అ.లు గల ఇంటికి హద్దులు: ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: గుగులోతు పాండ్య ఇల్లు, తూర్పు: క్రిష్ణ ఇల్లు, పడమర: బాణోతు రాజా ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **M/s.AARNA & AKSHAJ INDUSTRIES PRIVATE LIMITED, rep by its Director SRI MUNDLA MAHAVISHNU** intend to purchase the agriculture land admeasuring Ac.4.20 Gts in Sy.No.126/A/12/2/2/1/1 and Ac.4.00 Gts in Sy.No.126/A/17/1/1, together admeasuring Ac.8.20 Gts, situated at Vajinepalli Village, Chintalapalem (Mallareddygudem) Mandal, Suryapet District and **boundaries of Sy.No.126/A/12/2/2/1/1** North: Land of HCLEPI, South: Land of S.V.Real Holdings Private Limited, Sudha Mundla, Vettem Suhashini and others, East: NSP Canal, West: Sy.No.114 and Venture **boundaries of Sy.No.126/A/17/1/1** North: Land of HCLEPI, South: Land of HCLEPI, East: NSP Canal, West: Land of Marisetti Koteswar Rao and others from **H.C.L.ENERGY PLANTATIONS LIMITED, rep by its Agreement of Sale-cum-General Power of Attorney (Dated 22.02.2024 bearing No.107/2024) SRI BOBBA BHAGYA REDDY, S/o Bobba Koti Reddy** for consideration and also paid part sale consideration to him.

If any person or persons having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in its favour or its nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained.

Hence, this public notice.

Sd/- **P. ACHUTHAM REDDY,**
**G. RAJENDER REDDY,**
**N. ADITHYA VARDHAN REDDY**
Advocates, H.No.1-8-732/16,
1st Floor, Bhagyanagar Jr.College Building,
Vegetable Market Road, Nallakunta,
Hyderabad. Phone: 9848896888

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SMT SUDHA MUNDLA,** W/o Vamshidhar Reddy Kallem intend to purchase the agriculture land admeasuring Ac.8.20 Gts in Sy.No.126/A/17/1/1, situated at Vajinepalli Village, Chintalapalem (Mallareddy gudem) Mandal, Suryapet District and bounded on North: Land of HCLEPI, South: Land of HCLEPI, East: NSP Canal, West: Land of Marisetti Koteswara Rao and others from **H.C.L.ENERGY PLANTATIONS LIMITED, rep by its Agreement of Sale-cum-General Power of Attorney (Dated 22.02.2024 bearing No.107/2024) SRI BOBBA BHAGYA REDDY, S/o Bobba Koti Reddy** for consideration and also paid part sale consideration to him.

If any person or persons having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in her favour or her nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained.

Hence, this public notice.

Sd/- **P. ACHUTHAM REDDY,**
**G. RAJENDER REDDY,**
**N. ADITHYA VARDHAN REDDY**
Advocates, H.No.1-8-732/16,
1st Floor, Bhagyanagar, Jr.College Building,
Vegetable Market Road, Nallakunta,
Hyderabad. Phone: 9848896888